క్లుప్తంగా

ఆరోగ్య మేళా


తంగళ్లపల్లిలో సైక్లింగ్ ప్రారంభిస్తున్న ఎంపీపీ

వేములవాడరూరల్/చందుర్తి/తంగళ్లపల్లి: ఆజాదీకా అమృత్ మహోత్సవంలో భాగంగా సైకిల్ ఫర్ హెల్త్ కార్యక్రమాన్ని వేములవాడ మండలంలోని మర్రిపల్లి, కోనరావుపేట, తంగళ్లపల్లి మండలం ఓబులాపూర్, నేరెళ్ల పీహెచ్సీ ఆవరణలో మంగళవారం వైద్య సిబ్బంది నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ పడిగెల మానస, మెడికల్ ఆఫీసర్లు స్నేహ, దివ్యశ్రీ, జిందం రేఖ, వేణుమాధవ్, సర్పంచ్ అంకారపు అనిత, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రతిష్ఠాపన ఉత్సవాలు


ఉత్సవాల్లో పాల్గొన్న చైర్‌పర్సన్ కళ

సిరిసిల్లటౌన్: స్థానిక విద్యానగర్ హనుమాన్ ఆలయంలో రెండ్రోజులుగా ధ్వజస్తంభ సహిత ఉష్ణవాహన, బలిపీఠ మహోత్సవాలు మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ-చక్రపాణి దంపతుల చేతుల మీదుగా జరుగుతున్నాయి. మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఈనెల 13 నుంచి 15 వరకు ఆలయంలో ప్రత్యేక పూజలు, యజ్ఞాలు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో టీఎస్‌పీటీడీసీ చైర్మన్ గూడూరి ప్రవీణ్, వెంకన్న ఆలయ అధ్యక్షుడు ఉప్పుల విఠల్‌రెడ్డి, పోచమ్మ ఆలయ చైర్మన్ సిరిగిరి మురళి, పద్మశాలి సంఘం అధ్యక్షుడు గోలి వెంకటరమణ,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బొల్లి రామ్మోహన్, గాజుల బాలయ్య పాల్గొన్నారు.

రెండో రోజు ఆమరణ నిరాహార దీక్ష


దీక్షలో కూర్చున్న బీఎస్పీ నాయకులు

బోయినపల్లి: మండల కేంద్రంలో బీఎస్పీ ఆధ్వర్యంలో బీసీలకు 52 శాతం రిజర్వేషన్లు కల్పించాలని చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష రెండో రోజు నిర్వహించారు. ఈ దీక్ష శిబిరానికి పలువురు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా బీసీలకు 52 శాతం రిజర్వేషన్ కల్పించాలని, లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. కొంకటి శేఖర్, విశ్వం, మేకల రవీందర్,కడారి రాములు, శ్యామ్, మల్లేశం, తిరుపతి పాల్గొన్నారు.

డబుల్ బెడ్రూం ఇళ్ల కోసం..


నిరాహార దీక్షలు ప్రారంభిస్తున్న మిట్టపల్లి రాజమౌళి

సిరిసిల్లటౌన్: అర్హులకు డబుల్‌బెడ్రూం ఇండ్లు ఇవ్వాలని డిమాండ్‌తో చేపడుతున్న రిలే దీక్షలు మంగళవారం రెండో రోజుకు చేరాయి. దీక్షలను పార్టీ సీనియర్ నాయకుడు మిట్టపల్లి రాజమౌళి ప్రారంభించి మాట్లాడారు. నిరుపేదల సొంతింటి కలను కేంద్ర, రాష్ట్ర సర్కార్లు నిర్లక్ష్యం చేస్తున్నాయని దీనికి సరైన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. దీక్షల్లో మామిడాల పద్మ, శ్రీరామోజి లావణ్య, గాజుల కమల, చంద్రవ్వ, వీరేశం, రాజు, సదానందం, సూరం పద్మ, సామల కవిత పాల్గొన్నారు.


వేములవాడరూరల్: నూకలమర్రిలో నివాళి అర్పిస్తున్న బీజేపీ నాయకులు



వేములవాడ: వీర జవాన్లకు నివాళి అర్పిస్తున్న యువ ఫౌండేషన్ సభ్యులు

వీర జవాన్లకు నివాళి

వేములవాడ/వేములవాడరూరల్/చందుర్తి/ఎల్లారెడ్డిపేట/ఇల్లంతకుంట: పుల్వామా దాడిలో వీర మరణం పొందిన భారత జవాన్లకు జిల్లా వ్యాప్తంగా మంగళవారం ఘనంగా నివాళి అర్పించారు. రెండు నిమిషాలు మౌనం పాటించి, కొవ్వొత్తులు వెలిగించి జవాన్లకు నివాళులు అర్పించారు.


చందుర్తి: పుల్వామా దాడిలో మరణించిన సైనికులకు నివాళి అర్పిస్తున్న సభ్యులు

గంజాయి మత్తు.. యువత చిత్తు

- ఏడాదిలో ఏడుగురి అరెస్టు
- జైలుకు పంపినా మార్పు లేదు
- ఆందోళన కలిగిస్తున్న యువత పరిస్థితి
- మత్తు పదార్థాల రవాణాపై ఉక్కుపాదం



ముస్తాబాద్: పై ఫొటోలో పోలీసులు కౌన్సెలింగ్ ఇస్తున్న యువకుడి పేరు చిట్నేని వెంకటేశ్వర్లు. గూడెం గ్రామానికి చెందిన ఇతడు ఇంటర్ పూర్తికాగానే తల్లి అప్పు చేసి హైదరాబాద్‌లోని ఓ కార్పొరేట్ ఇంజినీరింగ్ కళాశాలలో చేర్పించింది. ఒక్కగానొక్క కుమారుడు కావడంతో గారాభంగా పెంచిందా తల్లి. కళాశాలలో వాతావరణానికి ఇబ్బంది పడ్డ ఆ యువకుడిని కొంతమంది స్నేహితులు చేరదీశారు. మెల్లగా వారు అతడికి గంజాయి అలవాటు చేశారు. దీంతో చదువు పూర్తిగా మానేసి ఎప్పుడు మత్తులో జోగుతూ జల్సాలకు అలవాటు పడ్డాడు. ఇంట్లో చదువుకుంటున్నట్లు నమ్మించి వారు పంపిన డబ్బులను తీసికెళ్లి గంజాయికి తగలెట్టాడు. చివరికి చేతిలో డబ్బులు లేక గంజాయి, సిగరేట్లు అమ్మడం ప్రారంభించాడు. గంజాయి అమ్ముతుండగా ఎల్ఎండీ పోలీసులు అతడిని ఒకసారి అరెస్టు చేసి, జైలుకు పంపినా మార్పు రాలేదు. చివరకు స్వగ్రామంలో కూడా గంజాయి అమ్మకాలు ప్రారంభించి, పోలీసు దృష్టిలో పడడంతో అరెస్టు చేశారు. సీఐ ఉపేందర్, ఎస్సై వెంకటేశ్వర్లు ఆయనను అదుపులోకి తీసుకుని కౌన్సెలింగ్ ఇచ్చారు. అతడి వద్ద గంజాయి స్వాధీనం చేసుకుని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. కోర్టు అతడికి ఏడాది జైలు, ఐదువేల జరిమానా విధించింది. విక్రమ్ లాంటి వారు మండలంలో చాలామంది ఉండడం ఆందోళన కలిగిస్తోంది. ఎందరో ఉన్నత చదువులకని వెళ్లి మత్తుకు బానిసలుగా మారుతున్నారు.



పోలీస్ నిఘాతో వెలుగు చూస్తున్న 'మత్తు'

ముస్తాబాద్ పట్టణం రోజురోజుకు విస్తరిస్తోంది. మూడేళ్లుగా ఇక్కడ గంజాయి వినియోగిస్తున్న విషయం పోలీసుల నిఘాలో వెలుగు చూసింది. మత్తుకు బానిసలుగా మారుతున్న యువతను లక్ష్యంగా చేసుకుని మహారాష్ట్ర, హైదరాబాద్ నుంచి గంజాయి రవాణా జరుగుతున్నట్లు పోలీసులు కనుగొన్నారు. డబ్బు సంపాదనే లక్ష్యంగా యువతను మత్తుకు బానిసలుగా చేశారు. మద్దికుంట, నామాపూర్, తెర్లుమద్ది, ముస్తాబాద్, పోతుగల్, గూడెం, చిప్పలపల్లి, చీకోడు, మొర్రాయిపల్లె గ్రామాల్లో గంజాయితో తయారు చేసిన బీడీలు, సిగరేట్లు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పలువురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు వారిని విచారించగా విస్తుపోయే నిజాలు వెలుగు చూశాయి. ముస్తాబాద్‌లో మెకానిక్‌గా పనిచేసే వ్యక్తికి దుబ్బాక, బండలింగంపల్లి, మహారాష్ట్ర నుంచి గంజాయి తీసుకువచ్చి, ముస్తాబాద్‌లో విక్రయించాడు. అతను మూడేళ్లుగా యువకులకు గంజాయిని విక్రయిస్తూ వస్తున్నాడు. వీరిలో ఇంటర్, డిగ్రీ చదివే విద్యార్థులు ఉండడం పోలీస్ అధికారులను విస్మయానికి గురిచేసింది. హైదరాబాద్‌లో బీటెక్ చదివే విద్యార్థులు సైతం అక్కడి కళాశాలల్లో గంజాయికి బానిసలుగా మారుతున్నట్లు పోలీస్ అధికారులు గుర్తించారు. అలాంటి వారందరికీ ఏడాది క్రితం కౌన్సెలింగ్ నిర్వహించారు.

బంగారు భవిష్యత్‌కు గండి..

ఉన్నత చదువులతో ఉద్ధరిస్తాడని గంపెడు ఆశలు పెట్టుకుంటున్న తల్లిదండ్రులకు తమ పిల్లలు ఏం చేస్తున్నారో తెలియడం లేదు. మత్తుకు బానిసలుగా మారే వారిని ఎలా రక్షించుకోవాలో తెలియక ఆందోళనకు గురవుతున్నారు. 2021 నవంబర్‌లో మహేశ్ గంజాయి విక్రయిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. దుబ్బాకలో గంజాయి సాగు చేస్తున్న బాలరాజును అదుపులోకి తీసుకుని జైలుకు తరలించారు. వీరి వద్ద 820 గ్రాముల ఎండు గంజాయి, 31 కిలోల గంజాయి ఆకును స్వాధీనం చేసుకున్నారు. అలాగే బండలింగంపల్లికి చెందిన షాహిద్ ముస్తాబాద్‌లో యువతకు గంజాయి విక్రయిస్తు పట్టుబడ్డాడు. వీరి వద్ద 57 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. వీరిలో ఎండీ షకీర్, మామిండ్ల వినయ్, బోయిని అజయ్‌ని పోలీసులు రిమాండ్ చేశారు. తాజాగా గూడెంకు చెందిన విక్రమ్‌కుమార్‌కు ఏడాది జైలు శిక్ష విధిస్తూ మెజిస్ట్రేట్ తీర్పు వెలువరించడంతో గంజాయి విక్రేతలు, వినియోగదారులలో మార్పు వస్తుందని పోలీసులు భావిస్తున్నారు.

అబ్కారీ శాఖ ఏం చేస్తోంది..

సారా, గుడుంబా నియంత్రణలో విజయం సాధించిన ఆబ్కారీ శాఖ, గంజాయి రవాణాను అడ్డుకునే విషయంలో మాత్రం ఆ స్థాయిలో విజయవంతం కాలేకపోతోంది. కేవలం పోలీస్ శాఖ మాత్రమే గంజాయి రవాణా, వినియోగంపై అరెస్టులు, దాడులు చేపడుతుండగా ఎక్సైజ్‌శాఖ మాత్రం ప్రచార ఆర్భాటం మినహా పెద్దగా ఏం చేయడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. గంజాయి సాగు, రవాణా, వినియోగంపై అబ్కారీశాఖ ఉక్కుపాదం మోపాలని సమాజం కోరుతోంది.

పిల్లలను గమనిస్తుండాలి



తమ పిల్లలు ఏం చేస్తున్నారో తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు గమనించాలి. వారి ప్రవర్తనలో మార్పులు వచ్చినట్లైతే ఆసుపత్రికి తరలించాలి. లేదా మానసిక వికాస నిపుణుల వద్దకు తీసుకెళ్లాలి. మత్తులు ఉన్నారా.. ప్యాకెట్ మనీ ఏం చేస్తున్నారు.. ఇంటికి ఎప్పుడు వస్తున్నారో తెలుసుకోవాలి. హాస్టల్‌లో ఉండే బాయ్స్ విషయంలో తరచూ చెకింగ్ చేసుకోవాలి.

– వెంకటేశ్వర్లు, ఎస్సై ముస్తాబాద్

బాధ్యతను తీసుకోవాలి



యువకులు మత్తుకు తొందరగా ఎడిక్ట్ అవుతారు. గాలిలో తేలియాడేలా ఉండే గంజాయి మత్తును తొందరంగా గుర్తించవచ్చు. మత్తుకు బానిసలుగా మారిన వారికి వెంటనే చికిత్సలు చేయించాలి. వారితో స్నేహంగా మెదిలి, అర్థం చేసుకోవాలి. వారి బాధ్యతను తీసుకుని స్వాంతన చేకూర్చాలి. మానసిక వికాసానికి కౌన్సెలింగ్ చేపట్టాలి.

– డాక్టర్ చింతోజు శంకర్

ఉన్నత లక్ష్యం నిర్దేశించాలి



సమాజంలో అధిక శాతం యువత మత్తుకు బానిసలవుతున్నట్లు తెలుస్తోంది. ఇలాంటి వారిని గుర్తించి, వారికి భవిష్యత్, కుటుంబ అవసరాలు, సమాజంపై అవగాహన కల్పించాలి. ఉన్నత లక్ష్యంతో ఎదిగేలా ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను వివరించాలి. ఇలాంటి రుగ్మతలు యువత లోనుకాకుండా ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలి.

– జిల్ల వెంకటస్వామి, బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్

కంటి వెలుగు శిబిరం ప్రారంభం

వేములవాడరూరల్: మండలంలోని మల్లారం గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ పండుగ తిరుపతి ప్రారంభించారు. ఉపసర్పంచ్ దశరథరెడ్డి, ఎంపీటీసీ పండుగ తిరుపతి, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

ఇల్లంతకుంట: మండలంలోని గాలిపల్లి గ్రామంలో తెలంగాణ ఫుడ్ కమిషన్ సభ్యుడు ఓరుగంటి ఆనంద్ ప్రారంభించారు. సర్పంచ్ వాణి, సెస్ డైరెక్టర్ రవిందర్‌రెడ్డి, వైద్యాధికారి రమేశ్ పాల్గొన్నారు.

వీర్నపల్లి: మండలంలోని అడవి పదిర గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ ఎడ్ల సాగర్ ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.


కంటి పరీక్ష చేయించుకుంటున్న గ్రామస్తుడు

తంగళ్లపల్లి: మండలంలోని ఓబులాపూర్‌లో ఏర్పాటు చేసిన కంటివెలుగు శిబిరం మంగళవారం ముగిసినట్లు మెడికల్ అధికారి జిందం రేఖ తెలిపారు.

ముస్తాబాద్‌ను మున్సిపాలిటీగా మార్చవద్దు

ముస్తాబాద్: ముస్తాబాద్‌ను మున్సిపాలిటీగా మార్చవద్దు డిమాండ్ చేస్తూ బీజేపీ నాయకులు మంగళవారం మండల పరిషత్ ఎదుట ధర్నాకు చేపట్టారు. బీజేపీ మండల అధ్యక్షుడు కార్తీక్‌రెడ్డి మాట్లాడుతూ ముస్తాబాద్, పోతుగల్, మొర్రాయిపల్లె గ్రామాలను కలుపుతూ మున్సిపాలిటీగా మారుస్తున్నారనే సమాచారం ఉందన్నారు. దీనివల్ల ఉపాధి కూలీలు తీవ్రంగా నష్టపోయి పనులు దొరకని పరిస్థితి ఉంటుందన్నారు. పన్నులు పెరిగి సామాన్యులు జీవించలేరన్నారు. మండల పరిషత్ సమావేశంలో ముస్తాబాద్‌ను మున్సిపాలిటీగా చేయమని ప్రజాప్రతినిధులు ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఆందోళన చేస్తున్న వారిని ఎస్సై వెంకటేశ్వర్లు శాంతింపచేశారు. గతంలో అనేక నిరసన కార్యక్రమాలు చేసిన మంత్రి కేటీఆర్ స్పందించలేదన్నారు. ఈమేరకు ఎంపీడీవో రమాదేవికి వినతిపత్రం అందజేశారు. నాయకులు కోల కృష్ణ, అంజాగౌడ్, జనార్దన్, గోపి, కిట్టు, శేఖర్, వెంకటేశ్, రమేశ్, శ్రీనివాస్, రక్షిత్, సాగర్, రాకేశ్ పాల్గొన్నారు.


ధర్నా చేస్తున్న బీజేపీ నాయకులు

ఘనంగా మహా లింగార్చన పూజ

చందుర్తి: చందుర్తి మండల కేంద్రంలోని శ్రీమహాలక్ష్మీదేవాలయం ఆవరణలో శివస్వాముల ఆధ్వర్యంలో నిర్వహించిన మహా లింగార్చన పూజను మంగళవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. వేములవాడ శ్రీరాజ రాజేశ్వర స్వామి దేవాలయ వేదపండితుల మంత్రోచ్ఛారణ మధ్య మహలింగార్చన పూజను నిర్వహించారు.

వేదిక నిర్మాణానికి విరాళం

ఎల్లారెడ్డిపేట: మండలంలోని రాచర్ల గొల్లపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాల వేదిక నిర్మాణం కోసం అదే గ్రామానికి చెందిన భేతి శ్రీనివాస్, వేణు మంగళవారం రూ.30వేల నగదును ప్రధానోపాధ్యాయులు మురళీధర్‌కు అందజేశారు.

మార్కెట్ స్థలాలకు హద్దులు ఏర్పాటు చేయాలి

వేములవాడరూరల్: వేములవాడ ఏఎంసీ పరిధిలో ఉన్న స్థలాలకు వెంటనే హద్దులు ఏర్పాటు చేయాలని పాలకవర్గం అభిప్రాయం వ్యక్తం చేసింది. వేములవాడ ఏఎంసీ పాలకవర్గ చైర్మన్ మిర్యాల ప్రభాకర్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో పలువురు సభ్యులు మాట్లాడుతూ రైస్‌మిల్లుల అధికారులు కటింగ్ పేరుతో రైతుల నుంచి అదనంగా డబ్బులు కట్ చేస్తున్నారని, అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

విద్యార్థినికి అభినందన

చందుర్తి: మంచిర్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన కుంగ్‌ఫూ కరాటే పోటీల్లో బంగారు పతకం సాధించిన స్థానిక ప్రాథమిక పాఠశాలలో 3వ తరగతి విద్యార్థిని బండి శ్రీనిత్యను ఎంఈవో శ్రీనివాస్‌దీక్షితులు అభినందించారు. హెచ్ఎం విశృర్తి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

ఇల్లంతకుంట: మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు మంగళవారం ఇల్లంతకుంటలో సమావేశమై పెండింగ్ బిల్లులన్నీ విడుదల చేయాలని సర్పంచుల ఫోరం అధ్యక్షుడు చల్ల నారాయణ అన్నారు.

ప్రజాప్రతినిధులకు గౌరవం లేదా?

- అధికారులను నిలదీత
- సమాచారం ఇవ్వడంలేదంటూ మండిపాటు
- ముస్తాబాద్ మండల సర్వసభ్య సమావేశం

ముస్తాబాద్: తమకు అధికారులు కనీస గౌరవం ఇవ్వడం లేదంటూ సర్పంచులు, ఎంపీటీసీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ముస్తాబాద్ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ జనగామ శరత్‌రావు అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా సభ్యులు పలు ప్రశ్నలను సంధించారు.

➡ తెర్లుమద్దిలో పైపులైన్ పనులు పూర్తిచేసినా ఎంబీ రికార్డులు చేయడం లేదని, లోవోల్టేజీతో రైతులు నష్టపోతున్నారని సర్పంచ్ కిషన్ అన్నారు.

➡ వెంకట్రావుపల్లెలో పూర్తి చేసిన పనులకు రికార్డులు చేయాలని 45 రోజులు తిరిగిన ఈఈ పట్టించుకోవడం లేదని, పోతుగల్, ముస్తాబాద్‌లో ప్యాచ్‌వర్క్‌లు చేయడం లేదని, పశువుల షెడ్లకు బిల్లులు రావడం లేదని ఎంపీటీసీలు శ్రీనివాస్, బాలకిషన్ అన్నారు.

➡ ముస్తాబాద్ శ్మశానవాటికలో లైట్లు లేక ఇబ్బంది పడుతున్నట్లు ఎంపీటీసీ అన్నారు.


మాట్లాడుతున్న ఎంపీపీ శరత్‌రావు

➡ బందనకల్, ముస్తాబాద్‌లో వేలాడుతున్న విద్యుత్ తీగలను సరిచేయాలని సభ్యులు రామచంద్రారెడ్డి, శ్రీనివాస్ కోరారు.

➡ ముస్తాబాద్‌ను మున్సిపాలిటీగా మార్చవద్దని ఎంపీటీసీలు కోరారు.

➡ ముస్తాబాద్‌లో తాళాలు ఉన్న 16 ఇళ్లను స్వాధీనం చేసుకోని, ఖాళీగా వున్న ప్లాట్లను ఇతరులకు కేటాయించాలని ఎంపీపీ శరత్‌రావు ఆదేశించారు. తెర్లుమద్ది, తుర్కపల్లిలో డబుల్ బెడ్రూం ఇళ్లకు తక్షణమే బిల్లులు చెల్లించాలన్నారు. జెడ్పీటీసీ నర్సయ్య, సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి, రైతుబంధు సమితి అధ్యక్షుడు గోపాల్‌రావు, ప్యాక్స్ చైర్మన్ బాపురావు, ఎంపీడీవో రమాదేవి పాల్గొన్నారు.

సంజీవయ్యకు నివాళి


సంజీవయ్య విగ్రహానికి పూలమాల వేస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ కళ

సిరిసిల్లటౌన్: అట్టడుగు వర్గాల నుంచి ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగిన దామోదరం సంజీవయ్య భావితరాలకు స్ఫూర్తిదాయకమని సిరిసిల్ల మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ అన్నారు. మంగళవారం స్థానిక పాత బస్టాండ్‌లో సంజీవయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో టీఎస్‌పీటీడీసి చైర్మన్ గూడూరి ప్రవీణ్, కమిటీ చైర్మన్ రాగుల రాములు, సెస్ డైరెక్టర్ కొత్తపల్లి సుధాకర్, మున్సిపల్ మాజీచైర్మన్ ఆడెపు రవీందర్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

సమాచారం

మోడల్ స్కూల్ ప్రవేశాలకు దరఖాస్తులు

ముస్తాబాద్: మండలం నామాపూర్‌లో మోడల్ స్కూల్ ఆరో తరగతి ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపల్ అరుణ్‌కుమార్ కోరారు. ఈనెల 22 తేదీలోగా ఆన్‌లైన్ ద్వారా ప్రవేశ పరీక్ష ఫీజును చెల్లించవచ్చన్నారు. అలాగే ఏడు నుంచి పదో తరగతిలో ఖాళీగా వున్న సీట్ల కోసం కూడా దరఖాస్తులను ఆన్‌లైన్‌లో చేసుకోవాలన్నారు. ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 16న ఉంటుందని తెలిపారు.

మహిళలకు చెస్ చాంపియన్‌షిప్ పోటీలు

సిరిసిల్లకల్చరల్: సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా జిల్లాలోని మహిళలకు చెస్ చాంపియన్ షిప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు క్రీడల యువజన సర్వీసుల శాఖ జిల్లా అధికారి కె. ఉపేంద్రరావు ఒక ప్రకటనలో తెలిపారు. రాజీవ్‌నగర్‌లోని మినీ స్టేడియంలో ఈ నెల 16 నుంచి నిర్వహించే పోటీల్లో విజేతలను ఈ నెల 17న హైదరాబాద్ ఎల్‌బీనగర్ స్టేడియంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనాల్సి ఉంటుందన్నారు. ఆసక్తి గల మహిళలు బుధవారం సాయంత్రం 5 గంటల లోపు కలెక్టరేట్‌లోని యువజన సర్వీసుల కార్యాలయంలో తమ పేర్లు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాల కోసం 90594 65889 సెల్ నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

నియామకం

జగదాంబతండా బంజారా సంఘం కార్యవర్గం

ముస్తాబాద్: మండలంలోని జగదాంబతండా బంజారా సంఘం అధ్యక్షుడిగా భూక్య గురుబాబు నాయక్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా తెజావత్ దేవేందర్‌నాయక్, ప్రధాన కార్యదర్శిగా భూక్య చందునాయక్, కార్యవర్గ సభ్యులుగా దేవేందర్, రాజు, శౌరిలాల్, లక్ష్మణ్, చంద్రం, మోహన్ ఎన్నికయ్యారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో పది డెలివరీలు

వేములవాడఅర్బన్: వేములవాడ ఏరియా ఆసుపత్రిలో ఒకే రోజు 10 డెలివరీలు చేయడం జరిగిందని, వాటిలో ఐదు సాధారణ కాన్పులు, ఐదు ఆపరేషన్లు అని ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ రేగులపాటి మహేశ్‌రావు తెలిపారు. వేములవాడ పట్టణ, గ్రామీణ ప్రాంతాల ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రి సేవలు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు సంతోష్‌చారి, చైతన్యసుధా, జ్యోతి, సిబ్బంది పాల్గొన్నారు.

'హామీలిచ్చి మోసం చేసిన బీఆర్ఎస్'

సిరిసిల్లటౌన్: ఎన్నికలకు ముందు పేద వర్గాలకు అనేక హామీలిచ్చి అధికారంలోకి రాగానే బీఆర్ఎస్ సర్కారు వాటిని నెరవేర్చకుండా మోసం చేసిందని సిరిసిల్ల మున్సిపల్ మాజీచైర్మన్ ఆడెపు రవీందర్ అన్నారు. మంగళవారం సిరిసిల్లలోని సుభాష్‌నగర్, వెంకట్రావునగర్‌లలో బీజేపీ ప్రజాగోసపై నిర్వహిస్తున్న స్ట్రీట్‌కార్నర్ కార్యక్రమాల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పేదలకు డబుల్ బెడ్రూం, రేషన్ కార్డులు ఇవ్వడంలో ఎనిమిదేళ్లుగా తాత్సారం చేస్తుందని విమర్శించారు. సుభిక్షమైన పాలన బీజేపీతోనే సాధ్యమని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు శీలం రాజు, నవీన్‌యాదవ్, గాజుల వేణు, గౌడ వాసు, వేణు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక

ఎల్లారెడ్డిపేట: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఎఫ్‌పీఎస్టీ(ఫోరమ్ ఆఫ్ ఫిజికల్ సైన్స్ టీచర్) ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన మండల స్థాయి సైన్స్ టాలెంట్ పరీక్షలో స్థానిక పాఠశాలకు చెందిన సానియా ఫిర్దోష్ ప్రథమ స్థానంలో, దుమాల ఉన్నత పాఠశాల విద్యార్థి రామిండ్ల అభిశేక్ ద్వితీయ స్థానంలో రాణించారు. వీరు ఫిబ్రవరి 21న జరిగే జిల్లాస్థాయి పరీక్షకు ఎంపికైనట్లు హెచ్ఎం దబ్బెడ హన్మాండ్లు, ఎఫ్‌పీఎస్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దరిపెల్లి శ్రీనివాస్ తెలిపారు.

ఇంటి వద్దనే స్లాట్ బుకింగ్

వేములవాడఅర్బన్: వేములవాడ మండలం సంకెపల్లి గ్రామానికి చెందిన మారవేణి గంగయ్య ఐదేళ్లుగా మానసిక వికలాంగుడిగా ఉంటున్నాడు. ఈ విషయంపై జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి గౌతంరెడ్డి ఆదేశాల మేరకు మీ సేవ సిబ్బంది ఆనందం గంగయ్య ఇంటికి వెళ్లి ఈ నెల 27కు సందరం క్యాంపు కోసం స్లాట్ బుక్ చేసినట్లు తెలిపారు.